
Cover Page

DOI: http://ijmer.in.doi./2023/12.03.124
www.ijmer.in

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:3(6), March: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd March 2023
Publication Date:10th April 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

# ఆధునిక తెలుగు సాహిత్యంలో అస్పృశ్యతా నిరసన

**Mrs.Boppidi Keerthana**
Telugu Teacher,Telangana State Model School
Nellikuduru Mandal, Mahabubad District,Telangana State

నేడు ప్రపంచం ప్రపంచీకరణ, సరళీకరణ, ప్రవేటీకరణ పేర్లతో ఎంతో అభివృద్ధి చెందుతూ ముందుకు వెళుతుంది. అలాగే ఎన్నో మార్పులు చోటుచేసుకుంటున్నాయి. అయినప్పటికీ అస్పృశ్యతా భావం అనేది మాత్రం తన రూపాన్ని మార్చుకోవడంలేదు, నాశనం కావడంలేదు. క్రీస్తుపూర్వం నుండి ఈ భావన మూలాలు ఉన్నప్పటికీ, మనుధర్మ శాస్త్రం అమలులోకి వచ్చిననాటినుండి అస్పృశ్యతాభావం మరీ ఎక్కువైంది. తరువాత 5,, శతాబ్దాలలో బౌద్ధ, జైనమతాలు కొంతవరకు ఉపశమనం కలిగించినప్పటికీ తరవాత మరలా షరామామూలుగానే వ్యవస్థ తయారైంది. పాలకులు మారుతున్నారు, పాలన మారుతుంది కాని పాలితుల్లో మాత్రం అస్పృశ్యతా నివారణకు తమ జీవితాలనే అంకితం చేశారు. అలాగే కందుకూరి వీరేశలింగం వంటి కవులు కూడా అస్పృశ్యతా నివారణకు కంకణం కట్టుకుని కలాన్ని ఆయుధంగా ఉపయోగించి మార్పుకోసం ప్రయత్నం చేశారు.

అస్పృశ్యత ఎప్పుడు ప్రారంభమైనప్పటికీ, దాన్ని నిరశించే వ్యక్తులు అక్కడక్కడా ఉంటూనే ఉన్నారు. కాని ఫలితం అంతంతమాత్రమే. దీనికి ప్రధాన కారణం, మూఢ విశ్వాసాలు, సనాతన ఆచారాలు మొదలగునవి. అయితే ఆధునిక కాలంలో ఈ విధంగా వ్యతిరేకించే వర్గం ఎక్కువవడంతో, అలాగే అనేక రకాలుగా నిరసనలు, ఉద్యమాల వలన అస్పృశ్యత చాలావరకూ నవించింది. అంతేకాకుండా ప్రభుత్వాలు చేస్తున్న చట్టాలు కూడా చాలావరకు మార్పును తీసుకొస్తున్నాయి. కాని అది కృత్రిమంగానే చట్టాలకు భయపడి మాత్రమే అస్పృశ్యతా భావాన్ని భయటపెట్టనేలేదు. మనసునిండా, మనిషినిండా వ్యాపించి అలాగే ఉండిపోతుంది. ఇటువంటి తరుణంలో మనిషిలో మార్పు తీసుకు రావడానికి చైతన్యం చేయడానికి కందుకూరి వీరేశలింగం, గురజాడ అప్పారావు గారులాంటివారు సాహిత్యాన్ని ఆయుధాలుగా వాడుకున్నారు. వ్యవస్థలో మార్పు తీసుకురావడం కోసం తమ రచనల ద్వారా అంటే కవితలు, నవల, నాటకం, గేయాలు మొదలైన ప్రక్రియల ద్వారా అస్పృశ్యత నివారణకు కృషి చేశారు. నేటి కవులు రచయితలు కూడా ఈ విధానానికి సంఘీభావం తెలుపుతూ అనేక వ్యాసాల ద్వారా, కవితల ద్వారా కథలు ఇలా పలు రకాలుగా రచనలు చేస్తున్నారు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:3(6), March: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd March 2023
Publication Date:10th April 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

DOI: http://ijmer.in.doi./2023/12.03.124
www.ijmer.in

అస్పృశ్యత ఎప్పుడ ప్రారంభమైందో తెలియదు కాని హైందవ సమాజాన్ని ముక్కలు చేస్తూ జాతి ముఖంమీద మాయని మచ్చలా విస్తరించింది. అస్పృశ్యతకు పరోక్ష కారణమైన కులమతాలు సృష్టించింది. అయితే నవ్యాంధ్ర సాహిత్యంలో వెల్లివిరిసిన అస్పృశ్యతా నిరసన 'నా జాతి మానవ జాతి' అనే నినాదంతో పెనవేసుకున్న జాతీయోద్యమం మహోద్యమంగా మారి సామాన్యున్ని మాన్యుణ్ణి చేసి ఆధునిక తెలగు సాహిత్యంపై ఎనలేని ప్రభావాన్ని చూపింది., మనిషికి మనిషికి మధ్య పూడ్చ లేనంతగా పాతుకుపోయిన వర్ణ వ్యవస్థపై కత్తిగట్టిన నవ్యాంధ్ర కవులు వ్యక్తి స్వేచ్ఛను అరికట్టే సాంఘిక దురాచారాను దుయ్యబట్టడానికి కలాన్నే కత్తిగా మార్చుకున్నారు. ఆ ప్రయత్నంలో వచ్చిన నిరసనలను తెలియజెప్పేదే ఈ వ్యాసం.

సాహిత్యం కులమతాల గురించి, వర్ణవ్యవస్థగురించి ఎక్కువగా నిరసన తెలియ జేసిన ప్రజాకవి 'వేమన' సరళమైన నుడికారాల్ని ప్రయోగిస్తూ సామాన్యులకు సైతం అర్థమయ్యే విధంగా భాషను ఎంచుకొని, కుటిలతత్వం, మతోన్మాదం మీద తన కవిత్వంతో విరుచుకుపడ్డాడు. మానవత్వమే మతంగా విశ్వజనీనదృక్పథంతో కవిత్వం వెలువరిచాడు వేమన. 'కులంకన్న మిగుల గుణమె ప్రధానంబు' అని చాటాడు. మానవత్వ సాధనకు హిందూ సమాజంలో అడ్డంగా నిలిచింది వర్ణ వ్యవస్థ. సంఘంలో అందరితో సమానంగా జీవించలేక పంచములుగా, అస్పృశ్యులుగా ఉన్న వారి దుస్థితి చూసి.......

*"మాలవాని నేలా మరి మరి నిందింప*
*ఒడల నున్న మాంసమొకటి గాదె*
*వానిలోన వెలుగు వాని కులంబేది"* అంటూ ఆవేదన చెందుతూ

ఆక్రోశించాడు. అలాగే సమాజం, సమాజంలోని వ్యక్తులు, వ్యక్తుల తత్వాలు మనస్తత్వాలు గుర్తించిన వేమన ధనమే మూలం జననికంటూ కులం, గోత్రం, విద్యగల వాడు అయినా, పసిడిగలవాని బానిస కొడుకులనీ, కులముకన్న కలిమి ప్రధాన మనే ధనప్రధాన్యాన్ని గుర్తిచినప్పటికీ వేమన కులాలు, జాతి మొదలైన వాటిని తీవ్రంగా ఖండించి.....

*"కుక్క దిన్నవాడు గురులింగ జంగంబు*
*పంది దిన్నవాడు పరమయోగి*
*యేన్గుదిన్నవాడు ఎంత సుజ్ఞానిరా"* అని వివరించాడు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:3(6), March: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd March 2023
Publication Date:10th April 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

DOI: http://ijmer.in.doi./2023/12.03.124
www.ijmer.in

అవహేళనాత్మకంగా కులం ఘనము కాదు గుణం ఘనంబురా, కులంకన్న మీ కులగుణమే ప్రధానంబు, అని స్పష్టం చేశాడు.

వేమన ప్రజాకవి కంటే మందు హేతువాది. తన హేతువాద భావాలు అందరికీ ఆమోదయోగ్యంగా ఉంటాయి. అందుకే వేమన పద్యాల్లో సామాజిక దృక్పథం సర్వవిధాలా దర్శనమిస్తుంది.

"కులము హెచ్చు తగ్గు గొడవలు పనిలేదు
సానుజాతమయ్యె సకలకులము
హెచ్చు తగ్గుమాట లెట్టులుండగ వచ్చు''' అని తన సామాజిక దృక్పథాన్ని వ్యక్తం చేస్తూనే అస్పృశ్యతను నిరశించాడు.


మతాల మధ్య వైషమ్యాలు పరాకాష్ఠకు చేరి ధార్మిక సంబంధాలలో అగాధాలు ఏర్పడి దైవదూషణలతో ప్రారంభమై స్వమతాభిమానం పెరిగి ఆ ప్రభావం యదార్థం, వ్యవస్థాగతమైన భావితరంపై కూడా పడింది.

"ఆత్మశుద్ధిలేని ఆచారమదియేల
భాండశుద్ధి లేని పాకమేల
చిత్తశుద్ధిలేని శివపూజలేలరా'' అంటూ ప్రశ్నించాడు. అలాగే ఇంకా వ్యవస్థలో భేదాలు సృష్టించిన జాతి, కుల, మత భేదాలపై నూతన కవితాస్త్రాలను ప్రయోగించాడు.

అస్పృశ్యత నిరసనకు వేమన కంటే ముందు పోతులూరి వీరబ్రహ్మంగారు లాంటి వారు ప్రయత్నం చేశారు. వందల సంవత్సరం క్రితమే 'చాపకూడు' ద్వారా కులమత భేదాలను నిరసించి, నిర్మూలించే ప్రయత్నం చేశాడు బ్రహ్మనాయుడు. ఆ తరువాత డా॥ బి.ఆర్.అంబేద్కర్, మహాత్మాగాంధీ, రఘుపతి వేంకటరత్నం నాయుడు మొదలగు వారు ఈ దురాచారాన్ని ఖండించారు.

"విద్యాలయ శ్రేణి పెంపొందెనే కాని
అస్పృశ్యతా రోగమణగ లేదు
సభలు ఉపన్యాసాలు ప్రభవించెనేకాని
లంచాలనిప్పు చల్లారలేదు'' అని (బాపూజి)

కాళికాంబ శతకంలో పోతులూరి వీరబ్రహ్మంగారు అస్పృశ్యత గురించి నిరశన వ్యక్తం


Cover Page

DOI: http://ijmer.in.doi./2023/12.03.124
www.ijmer.in

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:3(6), March: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd March 2023
Publication Date:10th April 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf


చేశారు.. మనిషికి కూడు, గూడు, గుడ్డ ముఖ్యమని,అందరికీ అవసరంమైన వాటిపట్ల కూడా మతాల నీడ పడకుండా ఉండలేదు. వాస్తవానికి కూడా దేవాలయాలు ఆచారవ్యవహారాలపైనే అస్పృశ్యతా ప్రభావం ఎక్కువ కనిపిస్తుంది, అందేకే వీరబ్రహ్మం గారు.. "అన్నమయములైనవన్ని జీవమ్ములు

కూడులేక జీవకోటి లేదు

కూడు తినెడికాడ కుల భేదమేలొకో" అంటూ కాళికాంబ శతకంలో తన నిరసనను వ్యక్తం చేశారు.

ఇటువంటి భావాలు గల కవులు ఆధునిక కాలంలో చాలామంది ఉన్నారు. ఆ కాలంలో వేంకట పార్వతీశ్వర కవులు -

"మమత దప్పిన యాతడు మాలగాక
మాట దప్పిన యాతడు మాలగాక
అన్నెము బున్నెమును యెరుగనియట్టిమాల
మాలయేదేవుని యెడ బూలమాలగాన్" అని మాలకులం గురించి వారి 'మాల' పదానికి కున్న వ్యుత్పత్త్యార్థం గురించి వివరించే ప్రతయ్నం చేశారు.

ఆధునిక కవులలో సంఘసంస్కరణకు ఎక్కువ ప్రాధానమిచ్చిన కవి గురజాడ. గురజాడను అభ్యుదయ కవితకు ఆద్యుడని, ప్రతాళికుడని పెక్కు విమర్శకుల అభిప్రాయం. అటువంటి గురజాడ 1910లో సంఘ సంస్కరణకు పూనుకుని, ముఖ్యం మూఢ విశ్వాసాలతోపాటు కులవ్యవస్తను నిర్మూలించుటకు పెద్ద ప్రయత్నమే చేశాడు. కన్యాశుల్కం నాటకంతో పాటు, లవణరాజు కల వంటి చైతన్యాన్ని కోరే రచనలు చేశాడు. మంచితనమే దైవమని చాటి, మంచి అన్నది పెంచుమన్నా అని చెప్పిన గురజాడ .. "మంచి చెడ్డల మనుజులందున

యెంచి చూడగ రెండేకులములు
మంచి యన్నది మాలయైతే
మాలనేనవుదున్" - అని తన భావాన్ని వ్యక్తం చేశాడు.

'మలిన వృత్తులు మాల వారిని దేశమున కొందరి వెలకి దోసిలి మలినమే మాలా' అన్న ఆయన మానవులందరూ జ్ఞాన వంతులైనపుడు జాతిమత వర్గ బేధాలన్నీ రూపుమాసిపోతాయని నమ్మి ...

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:3(6), March: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd March 2023
Publication Date:10th April 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf
Cover Page
DOI: http://ijmer.in.doi./2023/12.03.124
www.ijmer.in

"యెల్లలోకము వొక్క యిల్లై
వర్ణ భేదము లెల్ల కల్లై అంటూ
మతములన్నియు మాసిపోవును
జ్ఞానమొక్కటి నిలిచి వెలుగును" అని నొక్కి చెప్పిన మహాకవి గురజాడ. ఇలా కవి భావనా ఎన్ని రకాలుగా వ్యక్తమయినా చివరి సారాంశం ఒక్కటే అదే మనుషులంతా ఒక్కటే.

'అంటరాని వసంతం' నవల రాసిన జి. కళ్యాణరావు అస్పృశ్యతను అడుగడుగునా ఎండగట్టాడు. పాత్రలముఖంగా కొన్ని సందర్భాల్లో ప్రత్యక్షంగా మరికొన్ని సందర్భాల్లో వ్యంగ్యంగా నిరసన తెలియజేశాడు. సామాజిక న్యాయం కావాలనే దానికి ప్రతీకంగా నిలిచింది అంటరాని వసంతం. అలాగే ఇటువంటి దురాచారాల్ని దుయ్యబట్టిన గాంధేయవాది ఉన్నవ లక్ష్మీనారాయణ పంతులు. అస్పృశ్యతను వస్తువుగా స్వీకరించి 'మాలపల్లి' నవల రాశాడు. సహజదనం ఉట్టిపడేలా ఈ నవలలోని పాత్రలే హరిజనులై ప్రత్యక్ష నిరూపణకు భాష్యం చెప్పారు లక్ష్మీనారాయణ. హరిజనుల సమస్యే ప్రధాన ఇతివృత్తం. అయితే ఉన్నవలక్ష్మీనారాయణ అస్పృశ్యతకు ప్రధాన కారణాలు రెండని అందులో మొదటిది 'దరిద్ర్యం' రెండవది 'అజ్ఞానం' అని మాలపల్లి నవల ద్వారా సందేశమందిచారు.

దేవులపల్లి కృష్ణశాస్త్రి రచనల్లో కూడా అస్పృశ్యత నిరసన కనబడుతుంది. కులమతాల్ని నిరసించాడు. ఆయన రచనల్లో మానవతావాదం దర్శనమిస్తుంది విశ్వమంతా దేవుడే అన్నప్పుడు కొంతమందిని మాత్రమే ఎందుకు అస్పృశ్యులుగా పేర్కొంటున్నారని ప్రశ్నించాడు.

"మాలలమేమో! పనికిమాలిన వారమో మేమొ!
శ్రీ లలితేశ్వర గలనవమాలా కుసుమాలేమో" అని త కవితాత్మను సాక్షాత్కరించాడు. అలాగే ...

'అడుగడుగున గుడి ఉంది
అందరిలో గుడి ఉంది' అని చాటిన కృష్ణశాస్త్రి శిధిలాయంలో శివుడే లేడోయ్ అంటూ వాడవాడలా వాడే, ఇంట్లో వాడే ఈ విశ్వమంతా పరమేశ్వరుడే అంటాడు. వికసించే విధానంలో మానవుడే మకుటధారి అని మనవతా వాదాన్ని

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:3(6), March: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd March 2023
Publication Date:10th April 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

DOI: http://ijmer.in.doi./2023/12.03.124
www.ijmer.in

ఎలుగెత్తి చాటిన దేవులపల్లి కృష్ణశాస్త్రి అస్పృశ్యతను రూపుమాపడానికి అన్ని విధాలా ప్రయత్నం చేశాడు.

దళితుల మతభేదాలను బహిర్గతం చేసి తమ ఆవేదనను, భావాలను రచనల ద్వారా వెలగక్కిన మహాకవి గుర్రం జాషువా. అగ్రవర్ణాల వారు సైతం ఆమోదించే విధంగా అస్పృశ్యతమీద ధ్వజమెత్తిన కవి చక్రవర్తి గుర్రం జాషువా. ఒక మతం పట్ల మరో మతం చూపే అలసత్వాన్ని సూటిగా ప్రశ్నించిన ఘనత కూడా జాషువాదే, అందుకే ఆయన రాసిన 'గబ్బిలం' అంత ప్రాచుర్యం పొందింది. ఇంకా 'గుడిసెలు కాలిపోతున్నాయ్' వంటి రచనలు చేసి ప్రజల బాధలను, అస్పృశ్యతను ఎండగట్టాడు.

భారతదేశంలో ఆకు, అలము, బండ, చెట్టు, పుట్ట అన్నీ దేవుళ్లే అయినా వర్ణ పిశాచం ఎంత ఘోరంగా, క్రూరంగా రాజ్యమేలుతుందో జాషువా తెలియజేశాడు. ఈ దేశంలో పంచమున్ని చూసినంత నీచంగా ఏ జంతువును చూడరని వాపోతున్నాడు జాషువా

*"కనుబడలేదు దైవతముగాని పదార్థము భారతంబునన్*
*గనుపడలేదు వర్ణమున కన్న పిశాచము భారతంబునన్*
*కనుబడలేదు సత్కులముకన్న మహాకళ భారతంబునన్*
*గనుపడలేదు పంచముని కన్నను నీచపు జంతు వేదియున్"*

అని జాషువా తన హృదయ వేదనాభరితాన్ని వెలగక్కాడు. కులం, మానవదాస్యం దళితున్ని ఎంత వేదనకు గురిచేస్తుందో జాషువా రచనలు పరిశీలిస్తే అవగతమవుతుంది.

*'కులముంచుకొని నన్ను గొలుచుకొండను వేల్పు*
*కడిగినా కన్నీరు తుడువ గలడె*
*మానవ దాస్యంబు మరిగిన లోకంబు*
*నెనరూని నా చెల్మి నెఱపగలదె ...* అంటాడు జాషువా.

సర్వ సంపదలకు సృష్టికర్తలుగా ఉన్నవారు ఈ దేశంలో శూద్రులని, వీరు బ్రహ్మ పాదాలనుండి పుట్టారని, అంతటితో ఆగకుండా మరికొందరిని పంచములుగా, ఛండాలురుగా, అంటరానివారుగా ముద్రవేసి వెలేస్తున్నారు. వీళ్ళు అన్నిపనులు చేయొచ్చు, కాని వీళ్ళను ముట్టుకుంటే ముట్టుడు. డప్పులు కొట్టేది, చెప్పులు కుట్టేది, కొల్లుగుంటలు తవ్వేది, శవాలు కాల్చేది ఇలా అన్ని రకాల వెట్టిపనులు చేసేది,

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:3(6), March: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd March 2023
Publication Date:10th April 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

Cover Page

DOI: http://ijmer.in.doi./2023/12.03.124
www.ijmer.in

వీధులూడ్చేది, పాయకానాలు కడిగేది, సామాజికావసరాలు తీర్చే అన్ని పనులు చేసేది వీళ్లే కాని వాళ్ళు అంటరానివాళ్ళు. ఈ అస్పృశ్యత జాఢ్యం దేశానికి చీడపురుగులాంటిది. ఈ దుర్మార్గాన్ని అంబేద్కర్ లాంటి భారత రాజ్యాధికార నిర్మాతలే అనుభవించారు. జాషువాకూడా దీనికి మినహాయింపు కాదు.

"నేను చిందులాడి నేను డప్పులు గొట్టి
యలసి సొలసి సత్తి కొలుపు గొలువ
ఫలితమెల్ల నొరులు భాగించుకొని పోవు
నీచమైన భూమి జూచినావే ... అంటాడు గబ్బిలంతో

దళితుడు. జాషువా గబ్బిలంలో తన అనుభవించిన ఆవేదనంతటినీ గబ్బిలంతో దళితుడి చేత చెప్పించాడు. జాషువా చాలావరకు తన జీవిత కాలం అంతా అస్పృశ్యత నివారణకే పాటుపడ్డాడు. ఇంకా, అస్పృశ్యత మాన్పలేనపుడు దేవుడైనా, అతని దశావతారాలైనా వృధా అన్నాడు.

"దశకోటి పంచములందు
ర్దశకై కన్నీటి చుక్కదాల్పని వేల్పుల్
దశ లక్షలేల? వెన్నుని
దశావతారంబులేల? ధర్మములేల? అంటాడు జాషువ.

కేవలం అస్పృశ్యతని గుర్తించిన తులనాడిన కవి మాత్రమే కాదు అందుకు తాపత్రయ పడ్డవాడు కూడా.

"ప్రార్థించినాడ సద్భక్తియై తలవంచి
అస్పృశ్యతా వారణాభిలాష' అంటూ తన కోర్కె తెలిపాడు.

ధర్మాన్ని వల్లెవేస్తూ అస్పృశ్యత పేరుతో ఆ ధర్మాన్ని పాటిస్తున్న వారి గుట్టురట్టు చేశాడు జాషువా.

ఆధునిక కవుల్లో అస్పృశ్యతను నిరసించిన మరో అభినవాంధ్ర యుగకర్త రాయప్రోలు సుబ్బారావు.

'రాష్ట్ర రాష్ట్ర దురాక్రమణలన్
మతమతాంతర మత్సరములన్
ప్రేమమయమూ విశ్వమానవ
గర్భమే గాయాలు పడెన్" అని ఆవేదన చెందుతూ

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:3(6), March: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd March 2023
Publication Date:10th April 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

Cover Page

DOI: http://ijmer.in.doi./2023/12.03.124
www.ijmer.in

పరమత సహనాన్ని పెంచుకోవలని ఆకాంక్షించాడు రాయప్రోలు సుబ్బారావు. హిందూ సమాజంలో శతాబ్ధాలుగా పాతుకుపోయిన అస్పృశ్యతను తొలగించడానికి అహర్నిశలు కృషి చేశారు. రాయప్రోలు. మిగతా కవుల్లానే అగ్రవర్ణాలకు చెందినవాడైనా, అభ్యుదయ దృక్పదపు నీడలో పెరగకపోయినా వారిలోని మానవతా దృక్పథం పొంగిపొరల తన 'తెనుగుతోట'లో ప్రశ్నించారు.

భగవద్గీతలో 'చాతుర్వర్ణం మయాస్పష్టం గుణకర్మ విభాగశః' అంటాడు కృష్ణ భగవానుడు. గీతలో పేర్కొన్న నాలుగు వర్ణాలు కాక ఐదవ వర్ణమైన పంచమవర్ణం ఎక్కడిదని ప్రశ్నిస్తూ "పసరముకన్న హీనుడభాగ్యుడైన యైదవ కులస్థుడెవరమ్మా సవిత్రి' అని అడుగుతాడు.

ఈ విధంగా ఆధునిక సాహిత్యంలో అస్పృశ్యత నివారణ అనేది అడుగడుగునా దర్శనమిస్తుంది. ఆధునిక కవులందరూ సంఘసంస్కర్తలు కాకపోయినప్పటికీ, అలాగే అగ్రవర్ణాలు, దిగువ వర్ణాలు అనే భేదం లేకుండా చాలామంది కవులు అస్పృశ్యత నివారణకోసం పాటు పడ్డారు. ఎవరు ఎన్ని రకాలుగా రచనలు చేసినా చివరకు సందేశం ఒకటే అదే అస్పృశ్యతా నివరారణ. జీవుల ఆత్మ ఒక్కటే అని ప్రబోధించిన భారతధర్మం మహోన్నతంగా వెలగాలంటే ఈ దేశం నుండి అస్పృశ్యతా భూతాన్ని తరిమికొట్టాలి.

**ఆధార గ్రంథాలు :**

1. తెలుగు సాహిత్య చరిత్ర - వెలమల సిమ్మన్న
2. తెలుగ సాహిత్య చరిత్ర - ద్వా. నా. శాస్త్రి
3. గబ్బిలం (జాషువా తాత్విక స్వప్నం) - తెలుగు అకాడమి,హైదరాబాదు
4. జాతీయకవి జాషువా- డా॥ కాలువ మల్లయ్య
5. వేమన భావన - ఎస్. గంగప్ప
6. వేమన - రాళ్ళపల్లి అనంతక్రిష్ణ శర్మ
7. కాళికాంబశతకం - పోతులూరి వీరబ్రహ్మం
8. లవణ రాజు కల - గురజాడ అప్పారావు.
9. తెనుగు తోట - రాయప్రోలు సుబ్బారావు
10. భగవద్గీత